# విశాల హృదయం

భోగాది సుధాకర్ బాబు



పదవతరగతి ప్రథమ శ్రేణిలో పాసయిందివిశాలాక్షి.

వెంటనే స్థానిక కాలేజీలో ఇంటర్ సీటు సంపాదించాడు తండ్రి లోకనాథం. ఆ రోజే మొట్టమొదటిసారిగా కాలేజీకి వెళ్ళబోతోంది విశాలాక్షి. తల్లి, తండ్రి కూతురిని తమ దగ్గర కూర్చోబెట్టుకుని విద్యాబుద్ధులు నేర్పుతున్నారు.

“అమ్మా విశాలా! నిన్నటివరకూ నీతో చదువుకున్న మగ వెధవలు ఇప్పుడు కాలేజీలోకి అడుగు పెట్టడంతో — తామేదో పెద్దవారిమైపోయామని అనుకుంటారు. నీలాంటి అమ్మాయిలను ఏడిపించి, తద్వారా వారు ఆనందిస్తారు. వాళ్ళు ఏమన్నా నువ్వు మాట్లా
మనమేమన్నా మాట్లాడితే వారు రెచ్చిపోయి వెకిలి
చేస్తారు. ఒక్కోసారి చెయ్యరాని పనులు కూడా
కాబట్టి— నువ్వేమీ మాట్లాడవద్దు!” గాద్గదిక స్వ
అంది — విశాలాక్షి తల్లి భ్రమరాంబ.

“అమ్మ చెప్పినవన్నీ తు.చ. తప్ప

పాటించమ్మా,! నీకేమన్నా నోట్సులు అవసరమొస్తే వారిని మాత్రం అడగొద్దు! నీకేం కావాలన్నా మేం తెచ్చిస్తాం!" లోకనాథం అన్నాడు.

"అలాగే నాన్నా! మీరు చెప్పినట్లే నడుచుకుంటాను. వారి మొహాలవైపు కన్నెత్తి అయినా చూడను!" నమ్రతగా బదులిచ్చింది విశాలాక్షి. తర్వాత కాలేజీకి వెళ్ళింది.

రెండు రోజులు గడిచాయి.

ఆ రోజు కాలేజీ విడిచిపెట్టగానే వడివడిగా నడుచుకుంటూ ఇంటికి వచ్చింది విశాలాక్షి. తల్లి ాదరంగా ఆహ్వానించింది.

"అమ్మా! ఈ రోజు కాలేజీలో ఓ సంఘటన ఃరిగిందే!" తల్లితో అంది.

"ఏమిటమ్మా అది?" తల్లి ప్రశ్నించింది.

"మరే! ఒక మగ వెధవ నా దగ్గరకొచ్చాడు..."

"నీ దగ్గరకొచ్చి ఏం చేశాడు?" తల్లి ఆందోళనగా ిడిగింది.

"అతడు నా దగ్గరకొచ్చినప్పుడు క్లాసులో ఎవరూలేరు! ా దగ్గరకొచ్చి మీరు చాలా బావుంటారు అన్నాడు!"

"ఆ తర్వాత వాడేం చేశాడు?"

"ఏం చెయ్యలేదు! 'మీ బుగ్గలపై ఒక్కసారి ుద్దుపెట్టుకుంటాను' అన్నాడు. అప్పుడు నేను – మా అమ్మా నాన్నల క్రమశిక్షణలో పెరిగినదాన్ని నేను. ుటువంటి పనులు చేయడానికి నాకు మనసొప్పదు" న్నాను!

"నా తల్లే... నా తల్లే..." సంతోషంగా వేళ్ళు రిచింది భ్రమరాంభ.

ఆ తర్వాత వాడు — "ప్లీజ్... ఒక్కసారి మీ ుగ్గలని స్పృశిస్తాను— నా జన్మధన్యమైపోద్ది!" అని బతిమాలాడు. నేను ఖచ్చితంగా చెప్పేశాను— "నేనటు ంటి పనులు చెయ్యను!" అని.

విశాలాక్షి చెప్పేమాటలకి తన బి.పి పెరిగిపోవడంతో – గుప్పెడు పంచదార తెచ్చి, కూతురి నోట్లో పోసింది భమరాంబ.

"ఆ తర్వాత వాడు మరీ దిగజారిపోయి— ఇప్పుడు ను మిమ్మల్ని ముద్దుపెట్టుకుంటే ఎవరైనా చూస్తారని యం వుంటే, సాయంత్రం మన కాలేజీ పక్కనున్న ార్కు వద్దకు రండి... అని చెప్పివెళ్ళిపోయాడు!"

"మంచిపనిచేశాడు వెధవన్నర వెధవ! ఈసారి గనక ళ్ళీవాడు పలకరిస్తే — చెప్పుతీసుకుని దవడ పళ్ళన్నీ లగొట్టు! వాడి దిష్టి తగులుతుంది నీకు.... పదమ్మా ానం చేద్దువుగాని" భ్రమరాంబ అంది.

"అమ్మా! వాడు చాలా బావున్నాడమ్మా! ిడికళ్ళలోని ఆర్ద్రతకి నేను కరిగిపోయానమ్మా! వాడి దాలు దొండపళ్ళలా వున్నాయి. ఒక్కసారి వాడిచేత ుద్దుపెట్టించుకుని వస్తానమ్మా! ఊ అనమ్మా! ప్లీజ్ మ్మా!" కూతురి చిలుక పలుకులు పిడుగుపాటులా ిపించాయి భ్రమరాంభకు. ✻

ఆనందం




మర్యాద

Madhav.




తప్పులు

